అనాధలను ఆదుకున్న బిసి మహిళా సంఘం

మన తెలంగాణ/మహబూబ్‌నగర్ టౌన్ : మహబూబ్‌నగర్ పట్టణంలోని మోతినగర్‌లోని వానగుట్ట ప్రాంతంలో ఉన్న అనాధ బాలికలను బిసి మహిళా సంఘం నాయకురాళ్లు ఆదుకున్నారు. ముగ్గురు అడపిల్లలకు తల్లి లేక పోవడం,తండ్రి తాగుడుకు బానీస కావడంతో ఆ చిన్నారులు అనాథులుగా మారిపోయారు. ఇందులో ఒక పాప ఇళ్లలో పని చేస్తూ ఇద్దరు చెల్లెల్లను సాకుతోంది. విషయం తెలుసుకున్న మహిళా సంఘం నాయకురాళ్లు వారికి కావాల్సిన బియ్యం, పప్పులు, ఉప్పు, బిస్కెట్లు, పండ్లు అందించి ఆదుకున్నారు.ఈ కార్యక్రంలో బిసి మహిళ సంఘం పట్టణ అధ్యక్షురాలు బోయిన సునిత, కార్యదర్శి రేవతి, ఉపాధ్యక్షురాలు చిట్టెమ్మ, సహాయ కార్యదర్శి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునిత మాట్లాడుతూ అనాధ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని, వీరికి చదువుతో పాటు వసతి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మానవతా దృక్పథంతో తమకు తోచిన సహాయం అందించామని తెలిపారు.

టీజీఈసెట్ ఫలితాల్లో దుప్పల్లి విద్యార్థి ప్రతిభ

రాష్ట్రస్థాయిలో 81వ ర్యాంకు సాధించిన మహేష్ చారి

మన తెలంగాణ/మదనపురం : తెలంగాణ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీజీ ఈసెట్) పరీక్ష ఫలితాల్లో దుప్పల్లి విద్యార్థి మహేష్ చారి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాడు టీజీఈసెట్ ప్రవేశపరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది అభ్యర్థులు పోటీ పడగా మహేష్ చారి ఈఈఈ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 81వ ర్యాంకు సాధించడం విశేషం. మహేష్ చారి చిన్ననాటి నుండే చదువుపై ప్రత్యేక శ్రద్ధ ఆసక్తి చూపుతూ క్రమశిక్షణతో ముందుకు సాగాడనీ తోటి స్నేహితులు తెలిపారు ఈసెట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన మహేష్ చారిని దుప్పల్లి గ్రామ పెద్దలు విద్యావంతులు యువకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు భవిష్యత్తు చదువులను రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

పోలీసు, రెవెన్యూ అధికారులు

మన తెలంగాణ/నారాయణపేట ప్రతినిధి : ప్రతి నెల చివరి తేదీన “పౌర హక్కుల దినోత్సవం” (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతున్నదని పోలీసు, రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గతంలో ఉన్న కుల వివక్షత ప్రస్తుతం కొంత తగ్గినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇంకా కనిపిస్తున్న అసమానతలు, అంటరానితనం పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. కుల వివక్ష నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి సమాజంలో సమానత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి, వారి హక్కుల పరిరక్షణ కోసం పోలీసు శాఖ రెవెన్యూ శాఖతో సమన్వయంగా ఈ పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి చట్టాల అమలు విధానం, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడం ద్వారా సామాజిక చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న కుల వివక్ష, అంటరానితనం, దళితుల భూవివాదాలు, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. కులం పేరుతో ఎవరినైనా దూషించడం, వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, సమాజంలో శాంతి, ఐకమత్యం నెలకొల్పేందుకు కుల, మత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు, ఇతరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాంల పంపిణీ

మన తెలంగాణ/కోస్గి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అమ్మ మాట అంగన్‌వాడి బాట' కార్యక్రమంలో భాగంగా గుండుమాల్ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలు 1,2,7లలోని చిన్నారులకు యూనిఫాంలను గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి ప్రసన్న, వార్డు సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలు చిన్నారుల విద్య,ఆరోగ్యం,వ్యక్తిత్వ వికాసానికి తొలి మెట్టుగా నిలుస్తాయని అన్నారు. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, ప్రాథమిక విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడి కేంద్రాలకు పంపించి వారు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మి ప్రసన్న,అంజియాదవ్,అంగన్‌వాడి టీచర్స్ ఉమ మహేశ్వరి,చంద్రకళ, అఫ్జల్ బేగంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పొందుతున్న వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

మన తెలంగాణ/నాగర్‌కర్నూల్ : తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలలో ప్రస్తుతం బ్యాంకు అకౌంట్ ద్వారా పెన్షన్ పొందుతున్న వారి వివరాలను ఎఫ్ఆర్ఎస్ ద్వారా యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించడం జరిగిందని, అందులో భాగంగానే మున్సిపల్ పరిధిలో బ్యాంక్ అకౌంట్ ద్వారా పెన్షన్ పొందుతున్న2652 మంది వివరాలు మే 30లోగా యాప్ లో వార్డ్ ఆఫీసర్ల ద్వారా అప్లోడ్ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. వార్డు ఆఫీసర్లు ప్రస్తుతం పెన్షన్ పొందుతున్న వారి యొక్క ఫోటో ఎఫ్ఆర్ఎస్ యాప్ లో తీసుకోవడం జరుగుతుందని, దీని ఉద్దేశం కొందరు పెన్షనర్స్ చనిపోయిన తర్వాత కూడా బ్యాంకు అకౌంట్ లో పెన్షన్ జమ కావడం జరుగుతుందని, అలాంటి వారిని గుర్తించడం కోసం ప్రతి పెన్షనర్‌ను ఫోటో తీయడం జరుగుతుంది. హాస్పిటల్ లో ఉన్న వారికి, మైగ్రేటెడ్ వారికి కొంతకాలం మినహాయింపు ఉంటుందని, కావున పెన్షనర్స్ అందరూ వార్డు ఆఫీసర్లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పాలమూరు రంగారెడ్డి పెండింగ్ పనులను వేగవంతం చేస్తాం

- గత ప్రభుత్వం కాళేశ్వరానికి ఇచ్చిన ప్రాధాన్యం పాలమూరుకు ఇవ్వలేదు
- అజిలాపూర్ లిఫ్ట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి

మన తెలంగాణ/మహబూబ్‌నగర్ బ్యూరో: పాలమూరు జిల్లా చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలమూరు రంగారెడ్డి ఇరిగేషన్‌తో పాటు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తిచేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివా రం దేవరకద్ర నియోజకవర్గం, దేవరకద్ర మండలంలోని రూ. 32.05 కోట్లతో నిర్మించనున్న అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... అజిలాపూర్ లిఫ్ట్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ లిఫ్ట్ వల్ల అజిలాపూర్, గద్దగూడం, వెంకటాయపల్లి గ్రామాలలో 1400 ఎకరాల ఆయికట్టుకు కోయిల్‌సాగర్ సోర్స్ నుంచి సాగునీరు అందుతుందని తెలిపారు.

కాళేశ్వరంకు ఇచ్చిన ప్రాధాన్యం పాలమూరుకు ఇవ్వలేదు

గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇచ్చినంత ప్రాధాన్యం పాలమూరు రంగారెడ్డితో పాటు కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, తదితర ప్రాజెక్టులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. పాలమూరును 90 శాతం పనులు పూర్తిచేశామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం పూర్తి అబద్ధమని వాఖ్యానించారు. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ఒక్క ఎకరా ఆయకట్టుకు సాగునీరు ఇవ్వలేదన్నారు. జూన్ 4, 5వ తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు తాను కూడా పెండింగ్ ప్రాజెక్టులను పరిశీలించి ఎన్ని నిధులైనా వెచ్చించి పూర్తిచేస్తామని వెల్లడించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, భూసేకరణ, ఆర్అండ్ఆర్, పెండింగ్ బిల్లులు, నిధులు విడుదల చేసి ఇరిగేషన్ ప్రాజెక్టు పెండింగ్ పనులను వేగవంతం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొడంగల్, నారాయణపేట, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు రంగారెడ్డి పనులను వచ్చే రెండున్నరేండ్లలో పూర్తిచేస్తామని ప్రకటించారు. స్థానిక శాసనసభ్యులు మధుసూధన్ రెడ్డి కోరిన విధంగా చౌదరపల్లి లిఫ్ట్‌ను మంజూరుచేస్తామని హామీ ఇచ్చారు. దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. కోయల్‌సాగర్ కాల్వల మరమ్మతులకు రూ.150 కోట్లు మంజూరు చేయాలని కోరారు. దీనిద్వారా 22 వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించవచ్చునని తెలిపారు. రూ.87 కోట్లతో చౌదరపల్లి లిఫ్ట్‌కు ప్రతిపాదనలు పంపామని అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ హరిప్రియ, ఎస్పీ జానకి, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మంత్రులు

అజిలాపూర్ శివారులో ఏర్పాటుచేసిన పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరిలు సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు, ఎంఎస్‌పీ చెల్లింపులపై రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తూ ఎంఎస్‌పీ రైతుల ఖాతాల్లో జమవుతున్నట్లు రైతులు మంత్రులకు వివరించారు.

పొగాకు వద్దు - ఆరోగ్యం ముద్దు

- పొగాకు రహిత సమాజం మనందరి లక్ష్యం
- జూనియర్ సివిల్ జడ్జి అవినాష్

మన తెలంగాణ/నారాయణపేట ప్రతినిధి : నారాయణపేటలోని ఆర్.డి.ఓ ఆఫీస్ లోని డిఎంహెచ్‌ఓ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ అధ్యక్షతన ‘ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం’ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దానిలో భాగంగా జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 31వ తేదీన మనం ‘ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం’ జరుపుకుంటున్నామని తెలిపారు. పొగాకు వల్ల కలిగే ప్రాణాంతక అనారోగ్య సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పొగాకు వాడకం అనేది కేవలం ఒక వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలను కూడా ఆర్థికంగా, మానసికంగా చిన్నాభిన్నం చేస్తుంది. ఎంతో మంది చిన్న వయస్సులోనే ప్రాణాలు కోల్పోతున్నారని, కాబట్టి, మన ఆరోగ్యం, మన కుటుంబాల భద్రత కోసం మనం ఈ రోజే పొగాకుకు దూరంగా ఉండాలని గట్టిగా నిర్ణయించుకోవాలని, పొగాకును ఏ రూపంలో తీసుకున్నా – సిగరెట్లు, బీడీలు, గుట్కా, ఖైనీ లేదా జర్దా – అది ప్రాణాలకు హానికరమే అని తెలిపారు. పొగాకులో ఉండే నికోటిన్ అనే విష పదార్థం మనిషికి త్వరగా వ్యసనపరుడిగా మారుస్తుందని, దీని వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, నోరు, గొంతు క్యాన్సర్, గుండెపోటు వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయని తెలిపారు. ధూమపానం చేసేవారికే కాకుండా, ఆ పొగను పీల్చే చుట్టుపక్కల వారికి కూడా సమానమైన ప్రమాదం ఉంది.బాల్య వివాహాల కి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని, బాల్యకార్మిక వ్యవస్థ ని రూపుమాపాలి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మి పతి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జయచంద్ర మోహన్), డాక్టర్ లక్ష్మికాంత్, డాక్టర్ జాం రాజు, ఆంజనేయులు (ఏ.స్.ఐ), రఘువీర్(సీనియర్ అడ్వకేట్), ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మాయిలు బాల్య వివాహాలను వ్యతిరేకించాలి

- రక్తహీనతపై అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల్లో భాగంగా స్నేహ బాలికల సంఘాల మాక్ పార్లమెంట్ నిర్వహణ

మన తెలంగాణ/వనపర్తి ప్రతినిధి : అమ్మాయిలు బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ, సమాజంలో అన్ని అంశాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ (కిశోర బాలికల సంఘాలు)కు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలికలు ప్రధాన మంత్రి, స్పీకర్, ఎంపీల పాత్రలను ఎంతో ఉత్సాహంగా పోషిస్తూ పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించారు. మహిళా సంక్షేమం, మహిళల ఆరోగ్యం, అభివృద్ధి, వరి కొనుగోలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పలు సామాజిక అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ కిషోర బాలికల కోసం ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. సమాజంలో ఐక్యత చాలా ముఖ్యమని, బాలికల కోసం మాక్ పార్లమెంట్ నిర్వహించడం మంచి సాధనగా అభివర్ణించారు. సమావేశంలో విద్యార్థినులు మహిళల్లో రక్తహీనత, సమాజంలో జరుగుతున్న పలు సమస్యలపై ప్రశ్నలు అడగడం అభినందనీయమని అన్నారు. పార్లమెంట్‌లో చర్చించినట్లుగా ప్రతి ఒక్కరూ రక్తహీనత పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంగా, బలంగా ఉండాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా స్ఫూర్తి పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, వాటిపై గళం వినిపించాలని అన్నారు. ఉన్నత విద్య పూర్తి చేసిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. గత మూడు సంవత్సరాల్లో జిల్లాలో 60 బాల్య వివాహాలు జరిగినట్లు తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహ సమాచారం తెలిసినా వెంటనే 1098 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థినులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి మాట్లాడుతూ బాలికలు మధ్యలో చదువులు మానేయకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. బాలికలకు విద్యనే అత్యంత ప్రాధాన్యత కావాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను సాధించాలని అన్నారు. ప్రస్తుత కాలంలో బాలికలకు అనేక సవాళ్లు ఉన్నాయని, వాటిని అవగాహనతో అధిగమించాలని సూచించారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్ వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరికీ పోక్సో చట్టంపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రతి విషయాన్ని ప్రశ్నించే అలవాటు పెంపొందించుకోవాలని, ఏ రంగంలో ఉన్నా ఉత్తమ స్థానాన్ని సాధించాలని అన్నారు. అలాగే అవసరమైన సందర్భాల్లో ధైర్యంగా “నో” చెప్పే అలవాటు కూడా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన కమిషన్ చెక్కులను, ఎఫ్ పి ఓ సంఘాలకు సంబంధించిన చెక్కులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా బాలికల సంరక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డీఎస్పీ బాలాజీ నాయక్, డి సి ఓ రాణి, డి ఐ ఓ జ్యోతి, డి డబ్ల్యు ఓ సుధారాణి, డిఎంహెచ్వో సాయి నాథ్ రెడ్డి, డి ఐ ఈ ఓ నరేంద్ర, కేజీబీవీ అధికారిని, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, విద్యార్థులు, స్నేహ సంఘాల బాలికలు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారికి వీడ్కోలు

పోలీస్ శాఖలో అందించిన సేవలు అభినందనీయం

శేష జీవితం కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలి

మన తెలంగాణ/ధన్వాడ : ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా ఎంఏ .సమ్మద్ విధులు నిర్వర్తించి నేడు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన వారికి స్వీట్స్ పంచారు. పోలీస్ శాఖకు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పనిసరి ప్రక్రియ అని పేర్కొంటూ, పీసీ స్థాయి నుంచి ఎస్సై వరకు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవలందించిన ఏ ఎస్సై ఎంఏ సమ్మద్ 1984 బ్యాచ్‌కి చెందిన వారి సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో వారు పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.పదవి విరమణ అనంతరం శేష జీవితం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ నుండి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సూపరిండెంట్‌కు ఆదేశించారు. పదవి విరమణ అనంతరం ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, అవసరమైతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, ధన్వాడ ఎస్సై వెంకటేష్ గౌడ్, పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యువతలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువల పెంపుదలకు మాక్ పార్లమెంట్ దోహదపడుతుంది: జిల్లా ఎస్పీ

మన తెలంగాణ/మహబూబ్‌నగర్ బ్యూరో : జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఐడీఓసీ) కార్యాలయంలో కౌమార దశలో ఉన్న విద్యార్థుల కోసం మాక్ పార్లమెంట్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తుకు పునాదులని, వారికి ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, పాలనా విధానాలపై అవగాహన క ల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. మాక్ పార్లమెంట్ వంటి కా ర్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సమస్యల పరిష్కార సామర్థ్యం, సామాజిక బాధ్యత పెంపొందుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా కౌమార దశలో ఉన్న విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి, సైబర్ భద్రత, బాల్య వివాహాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన క ల్పించారు. మంచి ఆరోగ్యం, సమతుల ఆహారం, సురక్షిత జీవన వి ధానం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని, విద్యతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. సమాజాభివృద్ధిలో యువత చురుకైన పాత్ర పోషించాలని, దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు పార్లమెంట్ కార్యకలాపాలను అనుకరిస్తూ వివిధ ప్రజా సమస్యలపై చర్చించి తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ అధికారి నర్సింహులు, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా, ఇతర అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో కౌమార దశలో ఉన్న విద్యార్థులు పాల్గొన్నారు.

पंजाब नैशनल बैंक punjab national bank

అస్సెట్ రికవరి మేనేజ్‌మెంట్ బ్రాంచ్ హైదరాబాద్
6-3-865, "మై హోమ్ జూపల్లి", అమీర్‌పేట, గ్రీన్ ల్యాండ్స్, గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, హైదరాబాద్ - 500016. ఇ-మెయిల్ : cs4732@pnb.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనల క్రింద చదవబడే విధంగా స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్‌వారి అధీకృత అధికారిచే నిర్మాణాత్మకముగా/భౌతికముగా/లాంఛనప్రాయముగా స్వాధీనం చేసుకొని సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన పట్టికలో తెలిపిన విధంగా తేదీన ""ఎక్కడ ఎలా ఉందో అది అలా" "ఏది ఎలా ఉంటే అది అలా" మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే పద్ధతిపై విక్రయించబడును. సంబంధిత ఆస్తులపై దిగువ పట్టికలో తెలిపిన విధంగా రిజర్వు ధర మరియు బయానా పేర్కొనబడినది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నిర్దేశిత నియమ నిబంధనలు దిగువ తదుపరి షరతులకు లోబడి అమ్మకం ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తుల షెడ్యూల్

లాట్ నం.	బ్రాంచ్ పేరు / రుణగ్రహీత యొక్క ఖాతా పేరు & చిరునామాలు	తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ / యజమాని పేరు (తనఖాదారుల ఆస్తి)	ఎ) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) డిమాండ్ నోటీసు తేదీ బి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) రావలసిన బకాయి మొత్తం సి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనతా ప్రకటన తేదీ డి) స్వాధీనతా స్వభావం లాంఛన ప్రాయంగా/ భౌతికముగా/ నిర్మాణాత్మకముగా	ఎ) రిజర్వు ధర బి) బయానా సి) బిడ్డు పెంపుదల మొత్తం	ఇ-వేలం తేదీ / సమయం	సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన బాకట్లు రుణభారాల వివరాలు
1	మహబూబ్ నగర్ (211320) ఎఆర్ఎంబి, హైదరాబాద్ (473200) వద్ద ఖాతా నిర్వ ఉంచబడింది శ్రీ సురేష్ నరసింహులు పాలకుర్తి కేరాఫ్ : ఇంటి నం. ఎఫ్-3, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ దగ్గర, పనోరి, కుర్తి, గోవా జిల్లా, సిటీ-ఫోండా గోవా రాష్ట్రం, గోవా-403401.	తెలంగాణ మహబూబ్‌నగర్, వార్డు నం. 14, మహబూబ్‌నగర్, క్రిస్టియన్‌పల్లి గ్రామ ఎం.వి.ఎస్ జూనియర్ కాలేజి వద్ద శేషాద్రినగర్‌లో గల సర్వే నం. 153/ఏ లో 177.00 చ.గ.ల విస్తీర్ణం ప్లాట్ నం. 9పై ఇంటి నం. 14-5-37/1, గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల ప్లాట్, దక్షిణం: ప్లాట్ నం. 10, తూర్పు: ఇతరుల ప్లాట్, పడమర: 25' & 30' వెడల్పు రోడ్డు. యజమాని : శ్రీ సురేష్ నరసింహులు పాలకుర్తి	ఎ) 03.02.2025 బి) రూ. 28,35,526.03/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఐదు వేల ఐదు వందల ఇరవై ఆరు మరియు పైసలు మూడు మాత్రమే) ప్లస్ 02.02.2025 నుండి ఏమైనా చెల్లించిన మొత్తాలు తగ్గించి భవిష్య వడ్డీ మరియు వ్యయాలు. సి) 22.04.2025 డి) లాంఛనప్రాయ స్వాధీనత	ఎ) రూ. 55,89,000/- బి) రూ. 5,58,900/- సి) రూ. 50,000/-	23.06.2026న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు	అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు బాకట్లు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను.
2	మహబూబ్ నగర్ (211320) ఎఆర్ఎంబి, హైదరాబాద్ (473200) వద్ద ఖాతా ఉంచబడింది శ్రీ లక్ష్మీనారాయణ్ నరసిములు పాలకుర్తి కేరాఫ్ : 5-37/1, శేషాద్రి నగర్, మహబూబ్ నగర్, టిటిఎస్ డ్రైవింగ్ స్కూల్ దగ్గర, మహబూబ్‌నగర్, తెలంగాణ - 509001. కేరాఫ్ సదాశివ సుబ్రహ్మణ్యర్, ఇ.నెం. ఎఫ్-4, రాజ్ నికేతన్ బ్లాక్, ఏ-2, పోండా బది హాస్పిటల్ దగ్గర పోండా, నార్త్ గోవా, గోవా - 403401	రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప జిల్లా మహబూబ్‌నగర్ క్రింద మరియు మహబూబ్‌నగర్ మున్సిపాలిటి క్రింద మహబూబ్‌నగర్ క్రిస్టియన్‌పల్లి శివారు వద్ద సర్వే నం. 154/2 లో 100.00 చ.గ.ల తత్సమానమైన 83.61 చ.మీ.ల. విస్తీర్ణంగల ప్లాట్ నం.లు 22/ఎ, 23, 24/బి, లప్ 604.53 చ.అ.ల. ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి గ్రౌండ్ ఫ్లోర్ మరియు 604.53 చ.అ.ల. ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి 1వ అంతస్తులో నిర్మించిన గృహము యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 22/ఎ లోని మిగులు భాగము, ప్లాట్ నం. 23 లోని మిగులు భాగము, & ప్లాట్ నం. 24/బి భాగము, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు & ఇ.నం. 14-5-37/1, తూర్పు: ప్లాట్ నం. 24/ఎ, పడమర: ప్లాట్ నం. 22/బి. యజమాని : శ్రీ లక్ష్మీనారాయణ్ నరసిములు పాలకుర్తి	ఎ) 03.02.2025 బి) రూ. 29,76,243.02 (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల రెండు వందల నలభై మూడు మరియు పైసలు రెండు మాత్రమే) ప్లస్ 02.02.2025 నుండి ఏమైనా చెల్లించిన మొత్తాలు తగ్గించి భవిష్య వడ్డీ మరియు వ్యయాలు. సి) 22.04.2025 డి) లాంఛనప్రాయ స్వాధీనత	ఎ) రూ. 29,51,000/- బి) రూ. 2,95,100/- సి) రూ. 50,000/-	23.06.2026న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు	అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు బాకట్లు రుణభారములు లేవు. అయినప్పటికి బిడ్డర్లు వారంతటవారే బిడ్డింగుకు పూర్వమే క్షుణ్ణముగా విచారించుకోవలెను.

నియమ నిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 మరియు దిగువ తదుపరి షరతులలో తెలిపిన విధంగా నియమాలు మరియు నిబంధనలకు లోబడి అమ్మకం ఉండును.
1) సదరు ఆస్తులను "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే" "ఏది ఎలా ఉందో అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. (2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వైఫల్యములకు జవాబుదారి కాదు. (3) అమ్మకం ఇ-వేలం ప్లాట్‌ఫారం వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా పైన తెలిపిన విధంగా 23.06.2026న ఉ. 11.00 గంటల నుంచి దిగువ సంతకముదారుచే నిర్వహించబడును. (4) అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు https://baanknet.com & www.pnbindia.in ను సంప్రదించగలరు.

తేది: 29.05.2026, ప్రదేశము : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్